జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 2 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4



## డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గా డాక్టర్ వేణు మాధవ్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** సోమవారం ఖమ్మం డివిజన్ కు చెందిన పలువురు మెడికల్ ఆఫీసర్లు నూతనంగా పదోన్నతి పొందిన డెప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. వేణు మాధవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, డివిజన్ వైద్య అధికారుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డివిజన్ కు సంబంధించిన పరిపాలనా , ప్రోగ్రామ్ అమలు, ఫీల్డ్ లెవల్ కార్యకలాపాలు, అలాగే రాబోయే రోజుల్లో పరిష్కరించవలసిన ఆపరేషనల్ ఇష్యూలపై వివరంగా చర్చించారు. ఈ సందర్భనలో ప్రభుత్వ వైద్యుల సంఘం తెలంగాణ ప్రజారోగ్యం డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.శ్రావణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి డా రమేష్ కూడా పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో....

# కష్టపడే వారికే పదవులు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- **నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పదవి బాధ్యతల స్వీకరణ**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని, పార్టీ కోసం కష్టపడే వారికి మాత్రమే పదవులు దక్కుతాయన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా మాట్లాడుతూ నా నలబై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇతర పార్టీల్లో ఉన్నపుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మంచి సంబంధాలు పార్టీని నమ్ముకుని కష్టపడే వారికే కాంగ్రెస్ పార్టీలో పదవులు కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయం డిప్యూటీ సీఎం భట్టి సూచనలతో నిర్మాణం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పని చేయాలి.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ఉత్సవాలు దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.దేశ ఆర్థిక ప్రగతికి బాటలు

మిగతా 2 లో...



## అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- **అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి**
- **మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి**
- **మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల

మిగతా 2 లో...

## 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 10 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు.పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి 10 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటిని సరిగ్గా చేసేందుకు సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తే, వీటికి హాజరు కాని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.



## మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

- **దేశంలో తొలి సారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం మాజీ ఎంపీ నామ**
- **రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు మాజీ ఎంపీ నామ**
- **రైతన్నలకు అండగా ఉంటా మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025–26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసినవాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026–27 గానుగ సీజన్లో ఉచితంగా

మిగతా 2 లో...

## మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ




(మొదటి పేజీ తరువాయి...)

ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు.కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు,నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు.రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు.రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు,ఏజీఎం హెచ్ఆర్ నరేష్,విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

- **పోలీస్ కమిషనర్**





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అదేవిధంగా అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు,వేలిముద్రలను పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారని తెలిపారు.విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయాని,అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు పోలీస్ గస్తీ పెంచి,పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్,బస్టాండ్, హోటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికే పదవులు



(మొదటి పేజీ తరువాయి...)

వేసిన మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ పేరుతో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ,రేపటి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి.అందరికీ సంక్షేమం అందరికీ అబివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లక్ష్యం సమన్వయంతో పనిచేయండి డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్ లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు,కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్,నూతన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వర రావు శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు బాలసాని లక్ష్మీనారాయణ పూనుకోలు నీరజ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు చేనేత హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సాయికుమార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్ మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య కార్పొరేటర్లు మలేది వెంకటేశ్వర్లు రాపర్తి శరత్ మురళి నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ సభ్యులు బాణాల లక్ష్మణ్ షేక్ అబ్బాస్ బేగ్ జిల్లాలోని బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)


మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పోజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని,ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని,రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.త్రాగునీటి పైప్ లైన్,పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు.ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజేన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు.ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం.వెంకటేశ్వర్లు,ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## గురువారం నుండి నామినేషన్ల పర్వం

- **నామినేషన్ కార్యాలయాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**సత్తుపల్లి డిసెంబర్01(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడా,ఎప్పుడా అని ఎదురు చూస్తున్నా స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో మండలంలోని రాజకీయ వాతావరణం వేడెక్కింది. బుధవారం నుంచి నామినేషన్లు ప్రారంభం కావడంతో సోమవారం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎంపీడీవో కార్యాలయం, కిష్టారం గ్రామపంచాయతీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, కచ్చితంగా సహాయంగా ఉంటారని, నామినేషన్ వేసే అభ్యర్థులు అన్ని విధాల చూసుకొని పూర్తి ఫారాలు నింపి గెజిటెడ్ సంతకం చేపించి స్క్రూట్ ని చేసుకొన్న తర్వాత ఇవ్వాలని, అందుకు మా సిబ్బంది సహకరిస్తారని అన్నారు. ఎక్కువ క్లాడ్ లేకుండా,జాగ్రత్తగా ఉండాలని గ్రామాల్లోని జిపిఓలు, సెక్రటరీలో అందుబాటులో ఉంటారని, ప్రతి ఒక్కరికి సహాయకారిగా ఉంటారని అన్నారు. ఆర్వోలకు,ఏఆర్ఓలకు మెటీరియల్ పంపిణీ చేశామని, నామినేషన్ వేసే అభ్యర్థులు కార్యాలయానికి వచ్చి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని, వారందరికీ సహాయ సహకారిగా మా సిబ్బంది ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీ ఓ జోష్ణ దేవి,మాస్టర్ ట్రైనర్ మధు కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు .




**గ్రామాల్లో ఊపందుకున్న రాజకీయం...** సత్తుపల్లి మండలంలో 21 గ్రామపంచాయతీకి 208 వార్డు మెంబర్స్ ఉన్నాయని మొత్తం మీద 7 క్లస్టర్ గా విభజించారని కిష్టారం, రుద్రాక్ష పల్లి, కొత్తూరు, సిద్ధారం కిష్టాపురం గంగారం బేతుపల్లి విభజించారని, నామినేషన్లు దగ్గర పడటంతో ప్రతి ఒక్కరు వాటా పోటీగా ఉన్నారు. సర్పంచ్ అభ్యర్థిగా నేనుండాలి అనే గట్టి పోటీ మండలంలో కనిపిస్తుంది. ప్రజల ఇచ్చే తీర్పుతో ఎవరికి పదవి దక్కుతుందో ప్రజలే నిర్ణయిస్తారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి రామా రావు






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాను సారం డాక్టర్ డి.రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి గారి అధ్యక్షతన ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా స్థానిక . ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సమావేశం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.రామారావు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి గారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చాలని, ముఖ్యంగా యువత హెచ్ఐవి గురించి పూర్తిగా అవగాహన తెచ్చుకొని సమాజంలో అందరికీ హెచ్ఐవి పట్ల అవగాహన పెంపొందించాలని అదేవిధంగా హెచ్ఐవి బారిన పడిన వారి పట్ల వివక్షత చూపించకుండా వారికి జీవించే హక్కు ఉందని తెలుసుకొని వారికి సమాజం లో సముచిత స్థానం ఇవ్వాలని తెలియజేశారు.అదేవిధంగా హెచ్ఐవి బారిన పడకుండా అందరూ భాద్యతతో వ్యవహరించి హెచ్ఐవి గురించి తెలుసుకోవాలని ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో, నర్సింగ్ కళాశాల విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అందరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవాలని,హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవడానికి సిగ్గుపడవద్దని తెలియజేశారు. ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ప్రతి ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవి టెస్ట్ ఉచితంగా చేస్తారని పాజిటివ్ అయిన వ్యక్తులను ఏఆర్టి సర్వీసెస్ కు అనుసంధానం చేస్తారని తెలియజేశారు. అనంతరం డాక్టర్ వి.సుబ్బారావు డీటీసీఒ,ఎడిఎంహెచ్ఓ , ఏ ఎల్ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ కంట్రోల్ సొసైటీ విధించిన లక్ష్యాలను అందుకోవడంలో ఖమ్మం జిల్లా ముదంజ లో ఉందని తెలియజేశారు.అలాగే జిల్లాలో హెచ్ఐవి నిర్మూలల కొరకై జరుగుతున్న వివిధ ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థ ల కార్యక్రమాలను అందరికీ విపులంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో క్విజ్ కాంపిటీషన్లో విజేతగా నిలిచిన ఏ.ఎస్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిని చి.దేవి శ్రీ ప్రసన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి పై అవగాహన కరపత్రాలు పంచి హెచ్ఐవి పై అవగాహన కొరకు కళాజాత ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అలాగే ఖమ్మం జిల్లాలో హెచ్ఐవి నిర్మూలనలో,నియంత్రణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుమాధవ్ రావు, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి,డా.యం.నరేంద్ర,జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.రాజశేఖర్,డిసీహెచ్ఎస్,డా.అరుణ దేవి, ప్రోగ్రాం ఆఫీసర్,డా.సందీప్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డా.ఎం. సునంద మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చెంచురత్నం, డాక్టర్ మోహన్ రావు, ఏఆర్టి సీనియర్ మెడికల్ ఆఫీసర్, సుబ్రహ్మణ్యం, డి ఇ ఎం ఓ , అన్వర్ హెచ్ ఈ , జిల్లా హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ ఎన్.స్వప్న మాధురి,సిబ్బంది మహమూద్ అలీ,రామకృష్ణ,ఏ ఆర్ టి ఐ సి టి సి పిపీపీసీటీ,డి ఎస్ ఆర్ సి సిబ్బంది, క్రిస్టియన్ సర్వీసెస్ యూనిట్ ప్రతినిధి, సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధి, ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యన్.శంకర్, సిఎస్సి2.0 సిబ్బంది,జాగృతి సంస్థ మేనేజర్ హాలీం మరియు సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది,ఎస్ ఎస్ కె మేనేజర్ రామ కృష్ణ,సిబ్బంది,లింక్ వర్కర్స్ డిఆర్పి శివ మరియు సిబ్బంది, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది,మమత నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ ఎంపీహెచ్ఏ ఫిమేల్ కళాశాల విద్యార్థినులు,పులిపాటి ప్రసాద్ పారా మెడికల్ కళాశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం మహా అదృష్టం

- అయ్యప్ప మకర జ్యోతి పీఠం గురుస్వాములు.
- రుద్ర మన్విత్ కు అయ్యప్ప స్వాములు ఆశీర్వాదం.



**కారేపల్లి,డిసెంబర్ 01,ప్రజా జ్యోతి:** అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగటం తమ అదృష్టంగా భావిస్తున్నామని అయ్యప్ప మకర జ్యోతి పీఠం గురు స్వాములు గౌడుగు శ్రీనివాస్,కేశగాని బాలకృష్ణ, జంగా వెంకటేశ్వర్లు,దానబోయిన సమ్మయ్యలు అన్నారు.సోమవారం పీఠం గురు స్వామి మేకల సతీష్ కుమారుడు రుద్రమాన్విత్ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు రుద్రమన్విత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలు కల్పించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. అనంతరం గురుస్వాములు మాట్లాడుతూ ప్రతి ఏటా అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అయ్యప్ప స్వామి ఆశీర్వాదంగా భావిస్తున్నామని,కులమత భేదాలకు అతీతంగా ప్రతి బుధవారం అయ్యప్ప స్వామి అభిషేక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం,పీఠం అయ్యప్ప నామస్మరణతో భక్తిపారవశ్యంతో నిండిపోయిందనీ అన్నారు.ఈ కార్యక్రమములో జర్నలిస్టులు తేళ్ల శ్రీనివాసరావు,పగడాల నాగేశ్వరరావు, జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభం



**కారేపల్లి, డిసెంబర్ 1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ మండేపూడి వీర నాగేశ్వరరావు చేతుల మీదుగా స్థానిక బస్టాండ్ సెంటర్లో సోమవారం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బానోతు వీరన్న, అజ్మీర బిచ్చా నాయకు, తురక నారాయణ,మాన్సింగ్,పొదేం రామ్మూర్తి,జిట్టా నాయక్ సుజాత,రాం బాబు,విజయ భాయి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవెంకటగిరి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దీవెల వెంకటేశ్వరరావు

- సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ లో సేవలందించిన దీవెల
- నామినేషన్ దాఖలు చేసేందుకు భారీగా ఏర్పాట్లు



**తల్లాడ, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలం లోని కొత్త వెంకటగిరి గ్రామ ప ంచాయ తీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీవెల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరీలో ఉండేందుకు సిద్ధమయ్యారు. ఆయన గత 35 ఏళ్లుగా సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు. నీటి సంఘం డైరెక్టర్ గా కూడా పనిచేశారు. కాంగ్రెసులో ఎంతో అనుభవం ఉండటంతో ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపారు. ఈ ఎన్నికల్లో పంచాయతీ జనరల్ కు రావడంతో ఆయన సర్పంచిగా పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ గ్రామంలో కార్యక్రమాలు చేపడుతుండటం ఆయనకు కలిసి వచ్చే అంశం. వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్యకు సోదరుడు కావడం, స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి లాంటి నాయకులందరికీ ముఖ్య అనుచరుడుగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచిగా పోటీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆయన అభ్యర్థిగా ఉంటే గెలుపు సునాయాసం అవుతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ నెల మూడో తేదీన నామినేషన్ కు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## అడవిలా మారిన మధిర పాత శ్మశాన వాటిక – ప్రజల ఆందోళన


- పరిశీలనకు కమిషనర్‌కు ఫిర్యాదు





**మధిర ప్రజా జ్యోతి** మధిర ఎస్సీ కాలనీకి చెందిన పాత శ్మశానవాటిక దశాబ్దకాలంగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురై పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగి అడవిలా తయారైపోవడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్న విషయం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ ఆ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు గుమికూడడం, అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న భయంతో ప్రజలు కలవరపడుతున్నారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు ఆదివారం ఎస్సీ కాలనీ ప్రజలు పాత శ్మశానవాటికతో పాటు కొత్త శ్మశానవాటికను కూడా సందర్శించారు. పరిశీలనలో పాత శ్మశానవాటికలో శుభ్రత పూర్తిగా లేకపోవడం, ప్రవేశానికి కూడా మార్గం కనిపించనంతగా పొదలు పెరిగిపోవడం, పర్యవేక్షణ అసలే లేకపోవడం వంటి అంశాలు బయటపడ్డాయి. కొత్త శ్మశానవాటికలో కూడా పలు లోపాలు ఉన్నట్లు వారు గుర్తించారు. అనంతరం గుర్తించిన సమస్యలన్నింటిని మధిర మున్సిపాలిటీ కమిషనర్‌గారికి సోమవారం నాడు తెలియజేశారు పాత మరియు కొత్త శ్మశానవాటికలను తక్షణమే శుభ్రపరచి ప్రజల వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దకాలంగా ఉపేక్షకు గురైన ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ పెద్దలు, మరియు యువకులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవా ఫౌండేషన్ లోఅమన్ జన్మదిన వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు ఎర్రుపాలెం మండల గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నవ శకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్‌కోటేశ్వరి ల దంపతుల కుమారుడు అమన్ జన్మదిన వేడుకలు సోమవారం ఆదరణ సేవ ఫౌండేషన్ లోనీ వృద్ధుల సమక్షంలో ఘనంగా జరిపించినారు ఈ సందర్భంగా అమన్ తండ్రి రమేష్ మాట్లాడుతూ నా కుమారుని జన్మదినం ఇలాంటి వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో, ఎర్రుపాలెం ఫాదర్ ఏసు, నవ శకం ఎర్రుపాలెం మండలం ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు నాగమణి, సకిన వీడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి, ప్రభావతి ,బుజ్జి చింతరాల శ్రీనివాసరావు స్వాతి, కొత్తపల్లి బాబురావు మేరమ్మ ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవ అవగాహన కార్యక్రమం




**కల్లూరు డిసెంబర్ 01 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా సమితి (ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ప్రపంచ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో మొదలు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు కల్లూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు ర్యాలీగా తరలి అనంతరం మానవహారంగా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు ఎయిడ్స్ నిర్మూలన పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. హెచ్ఐవి నిర్మూలనకు రక్తమార్పిడి సమయంలో తగిన జాగ్రత్తలు పరీక్షలు నిర్ధారించిన తర్వాతే రక్తమార్పిడి చేయాలని తెలిపారు. విద్యార్థులు కౌమార దశలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. షెకీల భాను, బి. వీరభద్రం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, కళాశాల సిబ్బంది కె. శ్రీనివాసరావు, కె.కిరణ్ కుమార్, కె. వరలక్ష్మి ,జే వి ఎల్. ప్రసన్న, బి. శ్రీరాములు, జి. జ్యోతి, టి. పుల్లారావు, సి హెచ్. నాగమణి, మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది స్టాప్ నర్స్ రమాదేవి, రజిని, ఆరోగ్య మిత్ర బి. కృష్ణవేణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ శ్రేణుల కృషి




**కల్లూరు డిసెంబర్ 01 ప్రజా జ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీ పరిధి లోని కప్పల బంధం గ్రామం పడమటి బజారు నుండి సాగర్ కెనాల్ వరకు రహదారి పై గత ఐదు సంవత్సరాల నుండి రైతులు అవస్థలు పడుతున్న దృష్ట్యా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మట్టా అనుచరుడు బీరవల్లి మాధవ్ ఆధ్వర్యంలో రోడ్డుకి మట్టి తోలకం చేపట్టారు. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామంలో పడమటి బజార్లో రైతులు గ్రామస్తులు వెళ్లాలంటే ఇబ్బందిగా పడుతున్న తరుణంలో అట్టి రహదారికి మట్టి తోలకాలను చేపట్టారు. ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు నేడు బీరవల్లి మాధవ్ చొరవతో గ్రామస్తుల విన్నపం మేరకు ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్ లకు తెలియపరచి గ్రామ ప్రజల ఇబ్బందులను తీర్చినందుకుగాను గ్రామస్తులు, మహిళలు , రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, జంగిలి సీతారాములు, జంగిలి దుర్గాప్రసాద్ , కర్నాటి. జోషిరెడ్డి , పున్నం రవి పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అమరుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 16 వ వర్ధంతిని ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం దగ్గర పోతురాజు రమాదేవి ముదిరాజ్ అధ్యక్షతన ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఉద్యమకారిని రమాదేవి మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ట్యాంకుబండ పై కృష్ణయ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి సంగమేశ్వరావు ముదిరాజ్ తెలంగాణ బీసీ డెమోక్రటిక్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి, జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసే కృష్ణయ్య పేరు మీద అవార్డ్స్ ప్రకటించాలని కృష్ణయ్య జన్మస్థలమైన కామారెడ్డి జిల్లాకు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. నర్ల శేషయ్య ముదిరాజ్ బి సి ఎఫ్ ఖమ్మం జిల్లా కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారులు బచ్చల పద్మాచారి, గోవింద గురవయ్య,పాగి వెంకన్న, పమ్మి రవి,వంగపండు పుల్లారావు, వెంగంపల్లి సురేష్,కుడితి సురేష్, లింగన్న బోయిన సతీష్, అడ్వకేట్ పిట్టల రాంబాబు, ఆసిఫ్ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్

- **మధిర రూరల్ సీఐ డి.మధు**



**మధిర ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తల్లాడ పంచాయతీ అభ్యర్థిగా పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) ఖరారు

- **నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం..**



తల్లాడ, డిసెంబరు 1 (ప్రజా జ్యోతి ): తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తల్లాడ పట్టణానికి చెందిన బిసి కేటగిరీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) ఖరారయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం అధికారికంగా ఆయన పేరును ఎంపిక చేసింది. గత కొన్నాళ్ల నుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ఆయనను తల్లాడ పంచాయతీ జనరల్ అయినప్పటికీ బీసీ అభ్యర్థికి టికెట్ ను ప్రకటించారు. బీసీలకు న్యాయం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆయనను అధికారికంగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయన ఈనెల 3తేదీన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. జనరల్ అయినప్పటికీ బీసీకి చెందిన వ్యక్తికి టిక్కెట్ ఇవ్వటం పట్ల బీసీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

## సర్పంచ్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి

- **కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లోప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగిరేల ప్రతీ కార్యకర్త ప్రతి కాంగ్రెస్ పార్టీ అభిమాని కృషి చేయాలనీఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ విజయంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి వివరంగా తెలియజేయాలని ఆయన కోరారు ప్రతిపక్షాల వారు చెప్పే బూటకపు మాటలను మాయమాటలను నమ్మొద్దని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు

## ఉపాధి హామీ 16 వ విడత సామాజిక తనిఖీలు"

- **పని కాడ,ఇంటి కాడ వారే"**
- **5 కోట్ల 65 లక్షల 47 వేల 430 పై విచారణ"**







**వేంసూరు,డిసెంబర్01( ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లోని పల్లెల్లో 2024-2025 ఆర్థిక ఏడాది లో జరిగిన ఉపాధిహామీ పనులకు చెందిన16 వ విడత సామాజిక తనిఖీలు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయి.ఎక్కడ చూసినా అనగా కూలీల ఇంటి కాడ"పని జరిగిన ప్రదేశాలలో ఉపాధిహామీ తనిఖీ సిబ్బందే అగుపిస్తున్నారు.కూలీల నుండి నిజాన్ని రాబట్టడానికి కుస్తీ పడుతున్నారు.మునుపెన్నడూ లేని పద్ధతిలో సామాజిక తనిఖీ చేసే దానికి 17 మంది డిఆర్పి లు,ఇద్దరు ఎస్ ఆర్ పి లు ఇంటింటికి చలి గాలులను సైతం లెక్కచేయకుండా తిరుగుతున్నారు.ఇట్టి విషయమై యువ ఎంపీడీఓ దారెల్లి కావ్య ను నేటి ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి మల్లూరు చంద్రశేఖర్ వివరణ కోరగా ఆమె స్పందించారు.16 వ రౌండ్ సోషల్ ఆడిట్ లో కూలీల వేతనాలకు సంబంధించి 5 కోట్ల39 లక్షల 38 వేల 464 రూపాయలకు,మెటీరియల్ కు సంబంధించి 26 లక్షల 08 వేల 966 రూపాయలకు మొత్తంగా చూస్తే 05 కోట్ల 65 లక్షల47 వేల 430 రూపాయల ఖర్చుకు చెందిన వివరాలపై ఆడిట్ జరుగుతుందని ఆమె తెలిపారు.మొత్తం02 లక్షల 58 వేల826 పనిదినాలకు,536 పనులకు చెందిన వాటిపై క్షేత్రస్థాయిలో రాజకీయాలకతీతంగా సోషల్ ఆడిట్ సిబ్బంది విచారణ చేస్తున్నట్లు కావ్య స్పష్టం చేశారు.నిస్సందేహంగ ప్రజలు బాధ్యతగా నిజాలను ఆడిట్ సిబ్బందికి తెలపాలని కావ్య ప్రజలను కోరారు.అనంతరం ఉపాధిహామీ అదనపు కార్యక్రమ అధికారి (ఏపిఓ) పోతురాజు విజయ్ బాబు ను వివరణ అడగగా ఒక్క పైసా అవినీతికి తావు ఉండదని నిరంతరం పేదల శ్రేయస్సుకు సిబ్బంది ఐక్యమత్యంగా పని చేశామని లోపాలు ఉంటే తెలిపితే సరి చేసుకొని పథకం లక్ష్యం కోసం పని చేస్తామని తెలిపారు.

## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- **మధిర ప్రముఖ వైద్యులు డాక్టర్ కన కపుడి అనిల్ కుమార్**



**మధిర ప్రజా జ్యోతి** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా మధిర ప్రముఖ వైద్యులు డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్ మాట్లాడుతూహెచ్ఐవి నివారణ మనందరి బాధ్యతని చాలామంది యువత ఎయిడ్స్ పై అవగాహన లేకుండా తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని ప్రతి యువత హెచ్ఐవి గురించి తెలుసుకొని కండోమ్ వాడాలని హెచ్ఐవి లాంటి భయంకరమైన వ్యాధులు బారిన పడకుండాఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ,ఆరోగ్యమే ముద్దు హెచ్ఐవి వద్దు,సురక్షిత శృంగారం మంచిదని హెచ్ఐవి గురించి చర్చమాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ ఆయన అన్నారు. హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషితమైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది అన్నారు. ఎయిడ్స్ ఉన్న వ్యక్తులతో కలిసి కూర్చున్న కలిసి భోజనం చేసిన ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకదని ఈ సందర్భంగా తెలియజేశారుఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు పై వివక్షత సూపరాదని ప్రజలను ఆయన కోరారు